తప్పల్లేని ఓటరు జాబితా రూపొందించాలి

● వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, జనవరి 6 : తప్పులు లేని ఓటరు జాబిది రూపొందించడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ సూచించారు. శనివారం జిల్లా సమీకృత భవనంలోని కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో 2024 స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిద్ధం చేసిన ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. ప్రచురించిన జాబితా రాజకీయ పార్టీలకు అందజేయడంతో పాటు అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఉంచనున్నారన్నారు. ఓటర్ జాబితాలో ఓటర్లు తమ పేర్లను పరిశీలించుకుని ఏమైనా తప్పులుంటే సరిదిద్దుకోడానికి అవకాశం ఉంటుందన్నారు. ఫిబ్రవరి 8వ తేదీన తుది జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. ముసాయిదా జాబితాలో మార్పులు చేర్పులపై జనవరి 22 వతేదీ నుంచి ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తెలిపారు. మరణించిన వారి పేర్లను, ఈ ప్రాంతం నుంచి శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారిని గుర్తించి ఫారం 7 ద్వారా పరిశీలించి తగిన ఆధారాలతో జాబితా నుంచి పేర్లు తొలగించనున్నట్లు తెలిపారు. కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు లేదా పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పులు వంటివి ఉంటే ప్రతిపాదనలు ఇవ్వాలని రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా పార్టీల ప్రతినిధులు ప్రస్తుతం ఉన్న బీఎల్‌వోల పనితీరును సమీక్షించాలని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, తిరుపతిరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పరమేశ్వర్‌చారి, దాసోజ్ శ్రవణ్, త్రినాథ్, సయ్యద్ జమీల్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్‌తే జస్‌నందలాల్ పవార్

బండలాగుడు పోటీలకు అనుమతులివ్వండి

అలంపూర్, జనవరి 6 : నడిగడ్డ ప్రాంతంలో రైతులు సంబురంగా జరుపుకొనే జాతర్ల, తిరునాళ్ళలో నిర్వహించే ఎద్దుల బలప్రదర్శ, బండ లాగు పోటీలకు అనుమతులివ్వాలని అలంపూరు ఎమ్మెల్యే విజయుడు మల్టీ జోన్ -2 ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తరుణ జోషిని కోరారు. ఎమ్మెల్సీ చల్లా ఆదేశాల మేరకు శనివారం ఆయన హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అలంపూరు నియోజకవర్గంలో ఇటిక్యాల మండలం వావిలాలలో శివాంజనేయస్వామి జాతర, అయిజ మున్సిపాలిటీ పరిధిలో తిక్కవీరేశ్వర స్వామి జాతర ఆయా మండలాల్లో నిర్వహించుకునే ఉత్సవాల్లో రైతులు అనాదిగా నిర్వహిస్తున్న వృషభ రాజముల బండలాగుడు, బల ప్రదర్శన పోటీలకు అనుమతులివ్వాలని కోరారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు, జిల్లా మత్స్య కార సంఘం అధ్యక్షుడు గోపాల్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి, రంగారెడ్డి, రఘురెడ్డి, అశోక్, శీను, ధనుంజయ ఉన్నారు.

రైతుబీమా చెక్కు పంపిణీ

మానవపాడు, జనవరి 6: మండలంలోని పెద్ద ఆందాలపాడు గ్రామానికి చెందిన రైతు గొల్ల శివన్న ఇటీవల మృతి చెందాడు. దీంతో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బీమా చెక్కు మంజూరు కాగా శనివారం బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే విజేయుడు అందచేశాడు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యుగందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

● జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి

పాంరెడ్డిపల్లి గ్రామసభలో మాట్లాడుతున్నవన పర్తి జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి

అమరచింత, జనవరి 6 : ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తులను అందజేయాలని వనపర్తి జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి సూచించారు. శనివారం మండలంలోని సింగంపేట, పాంరెడ్డిపల్లి , అమరచింత పట్టణంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మండల అధికారులతో కలిసి పాంరెడ్డిపల్లిలో ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని సంక్షేమ పథకాలు పొందాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పావని, జెడ్పీటీసీ సరోజ, మండల ప్రత్యేకాధికారి స్వరణ్‌సింగ్, తాసీల్దార్ షేక్‌చంద్‌పాషా, ఎండీపీవో జ్యోతి, ఎంపీవో నర్సింహయ్య, ఆర్ఐ గోపాల్, నాగేంద్రం, పంచాయతీ కార్యదర్శులు శ్రీనువాసులు, భాస్కర్, ఏపీఎం శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

సామరస్యంగా పరిష్కరించుకోవాలి

● జిల్లా న్యాయమూర్తి బి.రవికుమార్

పెద్దమందడి, జనవరి 6: ప్రజలు న్యాయపరమైన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయమూర్తి బి.రవికుమార్ అన్నారు. శనివారం మండలంలోని జంగమాయిపల్లిలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు వివాదాలకు తావివ్వకుండా చూసుకోవాలన్నారు. కక్షిదారులు జిల్లా కేంద్రంలోని లోక్ అదాలత్‌ను సంప్రదించి రాజీ మార్గంలో తమ కేసులను పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం న్యాయవాదులు వివిధ చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు డి.కృష్ణయ్య, జి.ఉత్తరయ్య, నరేందర్‌బాబు, త్రినాథ్, సర్పంచ్ సతీశ్, ఏపీవో సురేశ్,ఎన్ .శ్రీనివాసులు, ఉప సర్పంచ్ బాలరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలి

పాన్‌గల్, జనవరి 6:ప్రజాపాలన ద్వారా వచ్చిన ఆరుగ్యారెంటీల దరఖాస్తులను గ్రామ సభలు నిర్వహించి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని సీపీఎం జిల్లాకార్యదర్శి ఎండి.జబ్బార్ అన్నారు. శనివారం మండంలోని రేమద్దుల గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆరుగ్యారెంటీల దరఖాస్తులైన మహాలక్ష్మి, ఉచిత విద్యుత్ పథకం, కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు తదితర వాటిని నిజమైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, ఆంజనేయులు,ఖాజా, భాస్కర్‌గౌడ్,నిరం జన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీని సందర్శించిన అదనపు కలెక్టర్

పెబ్బేరు, జనవరి 6: పెబ్బేరు మున్సిపాలిటీ కార్యాలయాన్ని శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సందర్శించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కరుణశ్రీ, కమిషనర్ ఆదిశేషు పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. కొన్ని అభివృద్ధి పనులకు ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించాలని కోరారు.

ప్రత్యేక ఓటర్ జాబితా విడుదల

గద్వాల అర్బన్,జనవరి 6 : ప్రత్యేక సవరణ ఓటర్ల జాబితాను అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాస్‌తో కలిసి కలెక్టర్ సంతోశ్ శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయో ఎన్నికలు-2024 కోసం రాజకీయ ప్రతినిధులతో కలిసి జిల్లా అధికారుల ఆధ్వర్యంలో విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నెల 22వ తేదీ వరకు మార్పులు,చేర్పులు,సవరణలు ఉంటే సంబంధిత తాసీల్దార్లు, బీఎల్ఓలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 8వ తేదీన తుది జాబితా విడుదల అవుతుందన్నారు. అనంతరం పీజేపీ క్యాంపులో ఈవీఎం గోడౌన్‌ను రాజకీయ ప్రతినిధుల సమక్షంలో ఓపెన్ చేసి ఈవీఎంలు, వీవీప్యాట్లను స్కాన్ చేసి ఎన్నికలకు సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలోఅ ధికారులువెం కటేశ్వర్లు, నరేశ్,వెంకటేశ్, నాయకులు ఉన్నారు.

పరిజ్ఞానం లేక కేసీఆర్ ప్రభుత్వంపై ఆరోపణలు

● ఏదుల, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులపై అవగాహన రాహిత్యం

● బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్

వనపర్తి, జనవరి 6: కాంగ్రెస్ నాయకులకు పాలనా పరిజ్ఞానం లేక కేసీఆర్ ప్రభుత్వంపై నిత్యం ఏదో ఒక ఆరోపణ చేయడం పరిపాటిగా మారిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పట్టణ కార్యాలయంలో ఆయన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతం పచ్చబడాలన్న ఆలోచనతో కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం, పాలమూర్-రంగారెడ్డి ప్రాజెక్టులను ప్రారంభించిందన్నారు. ఏదుల, పాలమూర్ రంగారెడ్డి ప్రాజెక్టులపై ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, మంత్రి జూపల్లి అవగాహన రాహిత్యంగా మాట్లాడుతున్నారన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలోనే ఉన్న మంత్రి జూపల్లికి ఆనాడు ప్రాజెక్టులు రూపకల్పన చేసిన విషయం తెలియదా అని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టులపై ఆనాడు ఎందుకు ప్రశ్నించలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి ఏదులపై అవగాహన లేక మాట్లాడుతున్నారన్నారు. ఏదుల రిజర్వాయర్ ఏర్పాటుతో వనపర్తి నియోజకవర్గంలో డీ-8 కాల్వతో ఈ ప్రాంతానికి సాగు,తాగు నీళ్లకు కొదవ లేకుండా గతంలోనే మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి చేశారన్నారు. రిజర్వాయర్ పరిసరాల్లో చుట్టూ 20 కిలోమీటర్ల వరకు భూగర్భజలాలు పెరిగాయన్నారు. పాలమూర్ రంగారెడ్డి ఎత్తిపోతలతో దక్షిణ తెలంగాణ సస్యశ్యామలంగా మారుతుందన్నారు. 12.50 లక్షల ఎకరాలకు సాగు నీళ్లు ఇచ్చేవిధంగా డిజైన్ చేసినప్పుడు మంత్రి జూపల్లి ఉన్నాడని గుర్తు చేశారు. దశల వారీగా నార్లాపూర్,ఏదుల, వట్టెం, కరివెన, ఉదండాపూర్ వంటి ప్రాజెక్టులను నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్నాయన్నారు. వనపర్తి నియోజకవర్గాన్ని శాశ్వత సాగునీటి సమస్య పరిష్కారానికి ఆనాడే మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఏదుల రిజర్వాయర్ ప్రతిపాదనల్లో ఓటీ (ఆఫ్ టెక్స్ట్బర్/తూము)ను డిజైన్ చేయించారన్నారు. ఏదుల రిజర్వాయర్ నిర్మాణం పై ఎమ్మెల్యే మేఘారెడ్డికి అవగాహన ఉందా లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులకు ఇచ్చిన వాగ్దానాలు ఎలా అమలు చేస్తారో ప్రజలకు వివరించే సోయి లేక కేసీఆర్ ప్రభుత్వం ఏదో చేసిందని ప్రజలకు అబద్దాలు చెప్పే ప్రయ త్నం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులకు మళ్లీ కొబ్బరికాయలు, శంకుస్థాపనలు చేసుకుంటూ కాలయాపన చేస్తున్నారే తప్పా మరోటి లేదన్నారు. ప్రతి మీటింగ్‌లో ప్రజలను మభ్య పెట్టేందుకు మాజీ మంత్రి పై లేనిపోనివి మట్లాడుతున్నారన్నారు. మీర్చిన ఆరు గ్యారెంటీల అమలు పై ప్రజల పక్షాన నిలబడి మిమ్మల్ని నిలదీశే రోజులు దగ్గర పడ్డుతున్నాయన్నారు. నియోజకవర్గంలో మిగిలిన అభివృద్ధి పనులు ఏలా పూర్తి చేయాల నే ఆలోచనతో ముందుకెళ్తే స్వాగతిస్తామ ని, లేకపోతే ఎక్కడికక్కడ ఎండ గట్టే పరిస్థితి వస్తుందన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు పాకనాటి కృష్ణ, కంచెరవి, సమద్, బండారు కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు కోళ్ల వెంకటేశ్, జాతృనాయక్, నందిమల్ల అశోక్, తిరుమల్, కృష్ణ, శరవంద, స్టార్‌రహీం, యుగేందర్‌రెడ్డి, వాల్మీకి సునీల్, తదితరులు పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్నగట్టు యాదవ్

ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ : ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు

బండపల్లిస మీపంలో ఆర్టీసీ బస్సు, బైకు

పాన్‌గల్,జనవరి 6:ఆర్టీసీ బస్సు, బైక్ ఢీకొని ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్రగాయాలైన ఘటన మండలంలోని బండపల్లి స్టేజీ సమీపంలో శనివారం చోటుచేసుకున్నది. ఎస్సై వేణు కథనం ప్రకారం.. తెల్లరాళ్లపల్లి తండాకు చెందిన ముడావత్ మహేశ్‌నాయక్, గౌతమ్ నాయక్ పని నిమిత్తం బైక్‌పై మండల కేంద్రానికి వెళ్లి తిరిగి గ్రామానికి వెళ్తున్నారు. బండపల్లి స్టేజీ సమీపంలో వనపర్తి నుంచి కొల్లాపూర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఓవర్‌టేక్ చేస్తుండగా ఢీకొట్టారు. దీంతో బైక్‌పై ఉన్న ముడావత్ మహేశ్(20)కి తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందగా బైక్‌పై ఉన్న గౌతమ్ నాయక్ ఎగిరి అటుగా వెళ్తున్న మరో బైక్‌పై పడ్డాడు. దీంతో ఆ బైక్‌పై ఉన్న బండపల్లికి చెందిన మొగిలి ఆంజనేయులు కిందపడడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. గాయపడ్డవారిని చికిత్స నిమిత్తం వనపర్తి దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

● 3 తులాల బంగారం, రూ.20వేలు స్వాధీనం

పోలీసులఅదు పులో ఉన్న దొంగ

కొత్తకోట, జనవరి 6: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగను అరెస్టు చేసినట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం గత నెలలో కొత్తకోట పట్టణం వనపర్తి రోడ్డులో రాఘవేందర్‌శెట్టి ఇంట్లో మూడు తులాల బంగారం, రూ. 20వేల నగదు చోరీ జరిగిందన్నారు. శుక్రవారం రాత్రి కొత్తకోట పట్టణంలో అనుమానాస్పందంగా తిరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా ధర్మవరానికి చెందిన ఖాజపీర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా కొత్తకొటతో పాటు కడప జిల్లాలో 8, రాయచోటిలో 4 దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపాడన్నారు. నిందితుడిని అరెస్టు చేసి 3 తులాల బంగారం, రూ.20వేల నగదు స్వాధీనం చేసుకొని శనివారం ఆత్మకూర్ కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

రాజీమార్గమే రాజమార్గం

గద్వాల అర్బన,జనవరి 6 : రాజీమార్గమే రాజమార్గం అని జిల్లా న్యాయసేవాధికార సంస్థ సభ్యులు, జిల్లా న్యాయమూర్తి గంట కవితాదేవి అన్నారు. శనివారం జిల్లా కేంద్ర సమీపంలోని నదీఅగ్రహారంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు లక్ష్మణ్, మహేశ్ తదితరులు ఉన్నారు.

రాజకీయాలకతీతంగా అభివృద్ధికి ప్రాధాన్యం

● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, జనవరి 6: రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని ఆదర్శ వంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. పట్టణంలోని 8 వవార్డులో, రేవల్లి , చిమనగుంటపల్లి, పెద్దగూడెం గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గన్ని అభివృద్ధి చేసుకొనేందుకు పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకొని ముందుకెళ్తానన్నారు. పట్ట ణ అభివృద్ధిలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని అసంపూర్తిగా మిగిలిన రో డ్డు విస్తరణ,డబుల్ బెడ్ రూం ఇండ్లు, డ్రైనే జీ సమస్య, స్మశాన వాటిక తదితర వాటివి పూర్తి నివేదిక ఇవ్వాలని మున్సిపాల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డిని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, ఎంపీపీ కిచ్చారెడ్డి వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, వార్డు కౌన్సిలర్స్ విభూతి నారాయణ, జయసుధ, బండారు రాధకృష్ణ, చీర్ల సత్యంసాగర్, లక్ష్మి, కైరున్ షఫీ, నాగన్నయాదవ్, లక్ష్మినారాయణ, మున్సిపపాల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, చిమనగుంటపల్లి సర్పంచు రామేశ్వరి, జెడ్పీటీసీ భీమయ్య, ఎంపీపీ సేనాపతి, సర్పంచ్ గౌతమి, ఎంపీటీసీ అంజనమ్మ, సర్పంచు కొండన్న, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

జగత్‌పల్లిలో...

పెద్దమందడి, జవవరి 6: పేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జగత్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలనకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రజాపాలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నదన్నారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

చిన్నంబావి మండలంలో...

చిన్నంబావి, జనవరి 6: అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ సోమేశ్వరమ్మ అన్నారు. శనివారం మండలంలోని వెల్టూరులో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో తాసీల్దార్ ఎండీ.ఇక్బాల్, ఎంపీడీవో రవినారాయణతో కలిసి ఆమె దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీవో రామస్వామి, అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

చిమనగుంటపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

17వేల దరఖాస్తులు..

పాన్‌గల్, జనవరి 6:ప్రజాపాలన ద్వారా ప్రజలనుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శనివారం ముగిసింది. మండలంలోని 28గ్రామాల నుంచి మొత్తం 17వేల దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీవో రఘురామ్ తెలిపారు.

పెబ్బేరు మండలంలో 13,040 దరఖాస్తులు

పెబ్బేరు, జనవరి 6: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు మున్సిపాలిటీ మినహా మిగితా అన్ని గ్రామాల్లో మొత్తం 13,040 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

ఆత్మకూర్‌లో..

ఆత్మకూరు, జనవరి 6: మండల వ్యాప్తంగా ప్రజాపాలన దరఖాస్తులు 6,594 వచ్చినట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. రేషన్‌కార్డు ఇతర వాటికి సంబంధించి 2609 దరఖాస్తులు వచ్చాయన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలోని 10 వార్డుల్లో 4747 ప్రజాపాలన దరఖాస్తులు వచ్చినట్లు కమిషనర్ నాగరాజు తెలిపారు.

జోగుళాంబ గద్వాల జిల్లాలో 1,55,324 దరఖాస్తులు

గద్వాల, జనవరి 6: ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కోసం గత నెల 28 నుంచి చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం శనివారం ముగిసింది. జిల్లాలోని 255 పంచాయతీలు, నాలుగు మున్సిపాల్టీలోని 77 వార్డుల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 1,55,324 దరఖాస్తులు అందాయని డీపీవో శ్యాంసుందర్ తెలిపారు.

ముగిసిన ప్రజాపాలన..

మల్దకల్, జనవరి 6: మండలంలోని తాటికుంట, మల్దకల్‌లో శనివారం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో కృష్ణయ్య తాసీల్దార్ హరికృష్ణ మాట్లాడుతూ మల్దకల్ మండల కేంద్రంలో 2,072 తాటికుంటలో 691 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు యాకోబు, అంజి, ఎంపీటీసీ జయమ్మ, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గద్వాల పట్టణంలో..

గద్వాలటౌన్, జనవరి 6: మున్సిపాలిటీలోని 37 వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రత్యేక కౌంటర్లు ఏర్పా టు చేసి ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. మున్సిపాలిటి పరిధిలో 19,964 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ నర్సింహ తెలిపారు.

పారదర్శకంగా దరఖాస్తుల స్వీకరణ

● జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోశ్ కుమార్

ధరూరు, జనవరి 6 : ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని జోగుళాంబ గద్వాల కలెక్టర్ బీఎం. సంతోశ్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన మండలంలోని పార్చర్ల గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలు ఇస్తున్న దరఖాస్తులను అధికారులు పరిశీలిస్తున్న తీరును పరిశీలించి సూచనలు చేశారు. దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించాలన్నారు. గ్రామంలో మొత్తం ఎన్ని కుటుంబాలు ఉన్నాయి, ఎన్ని దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో అబ్దుల్ జబ్బార్‌ను అడిగి తెలుసుకున్నారు. నేటితో దరఖాస్తుల ప్రక్రియ ముగుస్తున్నందున వాటిని త్వరగా డిజిటలైజేషన్ చేయాలని సూచించా రు. అనంతరం మండలంలో ఏర్పాటు చేసిన డాటా ఎంట్రీ కేంద్రాలను పరిశీలించారు. డాటా ఎంట్రీ ప్రక్రియ ఈనెల 17వ తేదీలోపు పూర్తి చేయాలని సూచించారు. ఒక్కో ఆపరేటర్ ప్రతి రోజూ కనీసం వెయ్యి దరఖాస్తులు ఎంట్రీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, స్పెషల్ ఆఫీసర్ రమేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బడిబయటి పిల్లలను పాఠశాలలో చేర్పించాలి

ధరూరు, జనవరి 6 : బయడి బయటి పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయుడు యోగేందర్ అన్నారు. శనివారం మండలంలోని మన్నపురంలో ఉపాధ్యాయులు బడిబయటి పిల్లల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను కలిసి 6 ఏండ్లు దాటిన పిల్లలను కచ్చితంగా పాఠశాలకు పంపించాలని సూచించారు. అలాగే బడి మానేసిన పిల్లల తల్లిదండ్రులకు నచ్చజెప్పి వారిని పాఠశాలకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు గజేందర్ గౌడ్, సీఆర్‌పీ నర్సింహ పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

వడ్డేపల్లి, జనవరి 6: మండలంలోని షాబాద గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు అజిద్‌ఖాన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అతని కుటుంబానికి శనివారం మిత్రులు ఆర్థిక సాయం అందజేశారు. శాంతినగర్‌లోని రవీంద్ర పాఠశాలకు చెందిన 1998-99 సంవత్సరం బ్యాచ్ మిత్రులు అజిత్‌ఖాన్ తల్లికి రూ. 30వేల నగదు అందజేసి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో లోకారెడ్డి, రాంప్రసాద్, వలి, అక్రం, ఆర్ఐ ఆంజనేయులు, మోహన్‌రావు, మధు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ

ఖిల్లాఘణపురం/అయిజ రూరల్/ చిన్నంబావి, జనవరి 6: మండల కేంద్రంలో ఖిల్లా శ్రీరామ మందిర క్షేత్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం రామ పూజిత అక్షింతలు ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు, యువకులు పాల్గొన్నారు. అలాగే అయిజ మండలంలోని తూంకుంటలో రామ భక్తులు అయోధ్య రామాలయంలో పూజించిన అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు. అలాగే చిన్నంబావి మండలంలోని పెద్దమారుర్ గ్రామ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికీ అయోధ్యరాముడి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు హనుమంతురావు, రాజుకుమార్, నరేందర్‌గౌడ్, మోహన్‌యాదవ్, సాయిబాబా, దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.

పెండింగ్ కూలి డబ్బులు చెల్లించాలి

ఆత్మకూరు, జనవరి 6: పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ కూలి డబ్బులు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. రాజు కోరారు. శనివారం ఆయన సంఘం సభ్యులతో కలిసి మండలంలోని తూంపల్లిన్ని సందర్శించి ఉపాధికూలీలతో మాట్లాడి వారి సమస్యలను ఆడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కూలీలకు రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కూలి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కూలీల ఖాతాలను త్వరగా ఆధార్ అనుసంధానం చేసి సకాలంలో డబ్బులు వచ్చేట్లుగా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

లూయిస్ బ్రెయిలీకి ఘననివాళి

వనపర్తి టౌన్, జనవరి 6: జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో శనివారం ఉద్యోగ